పాడా పీడీగా సత్యనారాయణ నియామకం

ప్రజాశక్తి - కాకినాడ, పిఠాపురం

పాడా పీడీగా జిల్లా హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకూ పాడా పీడీగా విధులు నిర్వహించిన ఎ.చైత్రవర్షిణి వ్యక్తిగత కారణాలతో సెలువ పెట్టారు. దీంతో ఆమె స్థానంలో పూర్తి స్థాయి బాధ్యతలను సత్యనారాయణకు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు ప్రకారం మంగళవారం సత్యనారాయణ పాడా పీడీగా బాధ్యతలు స్వీకరించారు.

పాడా పీడీ సత్యనారాయణ

పట్టింపులేని 'షెడ్యూల్' ఏరియా

- గుర్తింపు కోసం ఎదురుచూపులు
- అభివృద్ధికి దూరంగా సబ్ ప్లాన్ గ్రామాలు
- ఐటిడిఎలో విలీనం కాక సమస్యలు
- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వైసిపి పాలనలో గిరిజన గ్రామాలను ఏమాత్రం పట్టించుకోలేదు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నా, కనీస సౌకర్యాలు లేకున్నా ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులు గానీ వాటి సమస్యల పరిష్కారానికి నోరు మెదపడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తమకు తగిన న్యాయం చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో 16 గ్రామాలు, రౌతులపూడి మండలంలో 20, ప్రత్తిపాడు మండలంలో 20 గ్రామాలు ఉన్నాయి. వీటిల్లో దాదాపు 35 వేల మంది జనాభా ఉంటారు. షెడ్యూల్ గ్రామాలు కాక, ఐటిడిఎ పరిధిలోనికి రాక స్థానిక గిరిజనులు ఎటువంటి హక్కులు పొందలేకపోతున్నారు.

ఐటిడిఎలో విలీనం చేయాలి

10 గిరిజన గ్రామ పంచాయితీల్లో జరిగిన గ్రామసభ తీర్మానాలను వెంటనే అమలు చేయాలి. 56 గిరిజన గ్రాములను రంపచోడవరం ఐటిడిఎలో విలీనం చేసేలా నిర్ణయం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలి. గిరిజనుల హక్కులు కాపాడాలి.

దువ్వా శేషబాబ్జి, సిపిఎం జిల్లా నాయకులు

గుర్తింపు లేక..అభివృద్ధికి దూరంగా...

ఈ గ్రామాలను సబ్ ప్లాన్ గ్రామాలుగా గుర్తించాలని అనేక సంవత్సరాలుగా గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు వారి పట్ల నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నాయి. అభివృద్ధి లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని, చాలా మందికి సంక్షేమ పథకాలు అండడం లేదని వాపోతున్నారు. తమ భూములపై తమకే హక్కులు లేకుండా పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. అధికార పార్టీ నేతల అండదండలతో గత కొన్నేళ్లుగా అక్రమంగా మైనింగ్ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు.

ఐటిడిఎలో విలీనం కాక..

56 సబ్ ప్లాన్ గ్రామాలను ఐటిడిఎలో విలీనం చేయాలని ఏళ్ళ తరబడి గిరిజనులు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. పెద్ద మల్లాపురం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేసినా పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాన్ షెడ్యూల్‌లో ఉన్న ఈ మండలాల్లోని గిరిజన గ్రామాల్లో అంతా షెడ్యూల్ తెగలకు చెందిన వారే జీవనం సాగిస్తున్నారు. స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్ళు దాటినా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కానరాక ఆయా గ్రామాల్లో గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారు.

మౌలిక సదుపాయాలు కరువు

ఈ గ్రామాలకు కనీస సౌకర్యాలు లేవు. నిధులు విడుదల కావడం లేదు. విద్యుత్, రోడ్లు లేనే లేవు. కనీసం ఒక్క గ్రామానికి సైతం బస్సు సౌకర్యం లేదు. పాఠశాలల్లో మౌలిక వసతులు అస్సలు కనిపించవు. కొన్ని గ్రామాలకు 3 నెలలుగా విద్యుత్ పునరుద్ధరించలేకపోయారు. లో వోల్టేజీ సమస్యలు ఎక్కువగా ఉంది. అడవుల రక్షణ లేకుండా పోతుంది. పర్యవేక్షణ చేసే అధికారులు కరువయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సుదీర్ఘకాలంగా ఉద్యమం

56 గ్రామాలను ఐటిడిఎలో కలపాలని గత కొన్నేళ్లుగా గిరిజనులు ఉద్యమాలు చేస్తున్నారు. సిపిఎం, గిరిజన ఐక్య సాధన సమితిల ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు జరిగాయి. ఐటిడిఎ అధికారులతో సహా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు. 1950 నుంచి ఉద్యమాలు సాగుతున్నాయి. ఐటిడిఎలో కలపాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పెద్ద మల్లాపురం కేంద్రంగా ఒక గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అధికార పార్టీతో సహా మిగిలిన అన్ని పార్టీలు దీనిపై ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ఇటీవల శంఖవరం, రౌతులపూడి, ప్రత్తిపాడులలో గిరిజనులు ఆందోళన, ర్యాలీ నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతపత్రాలను తహాశీల్దార్ కార్యాలయాల్లో అందజేశారు.

కాకినాడలో అచ్చుతానందన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అచ్యుతానందన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ, పెద్దాపురం

సిపిఎం సీనియర్ నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు సిపిఎం ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం కచేరిపేటలోని సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.రాజశేఖర్ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వా శేషబాబ్జీ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించిన అచ్చుతానందన్ అసామాన్య నాయకుడుగా, అశేష ప్రజాభిమానం చూరగొన్న ప్రజానేతగా ఎదిగారన్నారు. వున్నప్రా వాయలార్ అనే సాయుధ పోరాటంలో పాల్గొన్నారని, 2006 నుంచి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ప్రజారంజకమైన పాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెఎస్.శ్రీనివాస్, నగర కన్వీనర్ పలివెల వీరబాబు, రూరల్ కమిటీ సభ్యులు టి.నాగేశ్వరరావు, పి.రామకృష్ణ మాట్లాడారు. 17 ఏళ్ళ వయసులో ఎర్రజెండా చేతపట్టిన అచ్యుతానందన్ కేరళలో తొలితరం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరని తెలిపారు. సిపిఎం ఏర్పాటులో, నిర్మాణంలో తనవంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అయినా అతి సామాన్యమైన జీవితం గడిపారని తెలిపారు. 7 సార్లు కేరళ అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్ 3 సార్లు ప్రధాన ప్రతిపక్షనేతగా వ్యవహరించారని, 101 సంవత్సరాలు జీవించిన అచ్యుతానందన్ ప్రజాసేవలో ధన్యజీవిగా చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. రాజ్‌కుమార్, నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు, మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, రూరల్ కమిటీ సభ్యులు టి.రాజా, ప్రజాసంఘాల నాయకులు చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, యు.సత్యనారాయణ, మంజన్, సింహాచలం, అనపర్తి ఏడుకొండలు, ఆదర్శ్, జైరాం, టి.రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురంలో వీఎస్.అచ్యుతానందన్ మృతికి సిపిఎం మండల కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, మండల సెక్రెటరీ డి.క్రాంతికుమార్, నాయకులు గడిగట్ల సత్తిబాబు, రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న, సిరపరపు మరిడియ్య, సుబ్బలక్ష్మి, కూనిరెడ్డి నరసింహమూర్తి, గూనూరు వెంకటరమణ, సిరపరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దాపురంలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - కోటనందూరు

మిడ్డే మీల్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మండల కార్యదర్శి షేక్ పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మిడ్డే మీల్స్, స్కూల్ ఆయాలు, నైట్ వాచ్‌మెన్ల సంఘాల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పెంచిన మెనూ ఛార్జీల జిఒను అమలు చేయాలని, గ్యాస్ సిలిండర్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, వేతనాలు, బిల్లులు 5వ తేదీ లోపే ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామాల్లో రాజకీయ వేధింపుల ఆపాలని డిమాండ్ చేశారు. మిడ్డే మీల్స్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బి.అమ్మాజి, ఎం.దేవుడమ్మ ఎన్నికయ్యారు. స్కూల్ ఆయాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎ.వెంకటలక్ష్మి, ఇ.అప్పలనరస ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎ.వరాలమ్మ, ఎస్.సత్యవతి, పి.సరస్వతి, పాల్గొన్నారు.

ఎంపికైన నూతన కార్యవర్గం

నిలకడగా ముద్రగడ ఆరోగ్యం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికత్స పొందుతున్న మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన పెద్ద కుమారుడు ముద్రగడ వీర్రాఘవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముద్రగడ అభిమానులు, కార్యకర్తలు, నాయుకులు ఆందోళన చెద్దవద్దని, దయచేసి ఎవరూ హైదరాబాద్ వెళ్ళవద్దని కోరారు. ఐసియులోకి ఎవరికి అనుమతి ఉండటం లేదని, త్వరలోనే ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివస్తారని ఆయన తెలిపారు.

ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణ, మండలంలోని పలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. డిఎంహెచ్ఒ నరసింహనాయక్, డిఐఒ కెవి.సుబ్బరాజు, డిపిఎంఒ జి.లక్ష్మి ఆసుపత్రిల్లో అందిస్తున్న వైద్య సదుపాయాలు, రక్త పరీక్షలు, ఇసిజి, మందుల నిర్వహణ, ఒపి రికార్డ్‌లను తనిఖీలు చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడారు. ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీధశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమృతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

డిగ్రీ కళాశాలను ఆపేసిన ఘనత జ్యోతులదే

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట నడిబొడ్డున నిర్మించాల్సిన డిగ్రీ కళాశాలను ఆపేసిన ఘనత ఎంఎల్ జ్యోతుల నెహ్రూకే దక్కుతుందనరి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట నరసింహం అన్నారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి చేశామని మీరు చెప్పుకుంటే సరిపోదని ప్రజలు చెప్పుకోవాలన్నారు. భగీరథుడు అని చెప్పుకుంటున్నారని, ఏనాడైనా చాగల్నాడు ద్వారా నీరు అందించారా? అని ప్రశ్నించారు. మీ వారి స్వలాభం కోసం డిజైన్లు మార్చడం వల్ల నీరు వెళ్లని పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటని నిలదీశారు. జగ్గంపేటను రెండుగా విడగొట్టడం మీ అభివృద్ధా అని ప్రశ్నించారు. మీ వల్లే జగ్గంపేట బ్రిడ్జి ఏర్పడిందని, నేను నెగ్గాక గండేపల్లిలో బ్రిడ్జి లేకుండా చేయడం జరిగిందన్నారు. గత ఏడాది కాలంగా వీరవరం రోడ్డును ఎందుకు వేయించలేకపోయారని నిలదీశారు. ఈ సమావేశంలో తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న, నాయకులు కరుటూరి శ్రీనివాస్, రావుల గణేష్‌రాజా పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తోట నరసింహం

మధ్యాహ్నం భోజనంలో నాణ్యత పెంచాలి

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్నం భోజనంలో నాణ్యత పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు గోపాలకృష్ణ, మండల నాయకులు రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జూనియర్ కళాశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని వారు పరిశీలించారు. భోజనం నాసిరకంగా ఉందని మరింత నాణ్యత పెంచాలని వారు డిమాండ్ చేశారు.

భోజనంను రుచి చూస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మరిడమ్మకు రూ.37.84 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ ఆలయంలో 46 రోజులకు సంబంధించిన హుండీల ఆదాయం రూ.37.84 లక్షల ఆదాయం వచ్చింది. మంగళవారం దేవాదాయ శాఖ జెవిఎ, సహాయ కమిషనర్ విజయ లక్ష్మి, సిఎఫ్ఒ వివి పల్లంరాజు పర్య వేక్షణలో ఆలయ అనువంశిక ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, పోలీసు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించారు. సాధారణ హుండీల ద్వారా రూ.37,50,460, అన్నదాన హుండీల ద్వారా రూ.33,555 వెరసి రూ 37,84,015 ఆదాయం సమకూరిందని ఎసి విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నగదును లెక్కిస్తున్న సిబ్బంది

వ్యభిచార గృహ నిర్వాహకులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ, పెద్దాపురం

పెద్దాపురంలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వారిని గుర్తించి అరెస్టు చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి కోరారు. మంగళవారం మహిళా సంఘాల ఐక్య వేదిక సభ్యులు ఎస్‌పి బిందుమాదవ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఎస్‌పి దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే కేసు నమోదు చేసి సంబంధిత బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వ్యభిచార గృహ నిర్వాహకురాలు భారతికి సహకరించిన పోలీసులను గుర్తించి విధుల నుండి తొలగించి, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత మహిళకు పునరావాసం కల్పించాలని కోరారు. ఎస్‌పిని కలిసిన వారిలో ఐక్య వేదిక నాయకులు మంగాదేవి, వెంకటలక్ష్మి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి.భూలక్ష్మి ఉన్నారు. సిపిఎం పెద్దాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ మాధవరావు, డిఎస్‌పి శ్రీహరిరాజులను సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి వ్యభిచార గహాలు నడుపుతున్న వారు, వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్‌పిని కలిసిన ఐద్వా నాయకురాలు రమణీ

నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

ప్రజాశక్తి - తుని

విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని తుని అగ్నిమాపక అధికారి కె.రాముడు అన్నారు. మంగళవారం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో స్కూలు కెప్టెన్, హౌస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయస్సులో బాధ్యతగా వ్యవహరించాలని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పదేళ్లపాటు కష్టపడితే మంచి ఫలితాలు సాధించుకోవచ్చునని అన్నారు. మంచి పౌరులుగా మారేందుకు నాయకత్వ లక్షణాలపై పట్టు సాధించాలని తెలిపారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరి భవిష్యత్తుకు వారే మార్గదర్శకులని, నాయకత్వం వహించడమంటే బాధ్యత తీసుకోవడమేనని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ద్వారా ఎంపికైన విద్యార్థులతో నాయకత్వ లక్షణాలను సక్రమంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి, హెచ్ఎంలు బి.సీతారాణి, బి.ప్రసూనమౌళి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెప్టెన్, హౌస్ కెప్టెన్ ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న రాముడు

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంను జనసేన పార్టీ నాయకులు పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాదార వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, ముత్యాల వెంకటరాజు, సత్తి సోమరాజు, అంకం ఓంకృష్ణ, అడబాల వీరబాబు, డ్రిల్ మాస్టర్ శ్రీమన్నారాయణ, శివరామకృష్ణ పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక రమణయ్యపేట మార్కెట్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ నాయకులు దేగల రమేష్ మాట్లాడుతూ తమ క్లబ్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించారు. వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణరాజు, చింతపల్లి సుబ్బారావు, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆదిత్యలో జాతీయ పతాక దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్, కాకినాడ ఐడిఎ సంయుక్త ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ త్రివర్ణ పతాకం విశిష్టతను వివరించారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం మన మువ్వన్నెల జెండా అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర వీరుల జీవిత త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్, కాకినాడ ఐడిఎలను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని వాలంటీర్లు పాల్గొన్నారు.

విజేతలకు సర్టిఫికెట్లు అందచేస్తున్న నాయుడు

రైతులకు అపరాల విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని రాజవరం గ్రామంలో రైతులకు మినుములు, రాగులు విత్తనాలను మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు లాలా కృష్ణవేణి, చింతకాయల రాజబాబు ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి ఈశ్వరరావు మంగళవారం అందజేశారు. రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

బాలల అక్రమ రవాణా నిర్మూలన

ప్రజాశక్తి - సామర్లకోట

అందరి భాగస్వామ్యంతో బాలల అక్రమ రవాణా నిర్మూలన సాధ్యమౌతుందని రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీదేవి అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం సామర్లకోట రైల్వే స్టేషన్‌లో అలెర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్‌సిఎఫ్ ఎఎస్ఐ విశ్వనాథ్ మాట్లాడుతూ బాలల, మానవ అక్రమ రవాణా, ప్రమాదాలపై ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే ఆర్‌పిఎఫ్ సిబ్బందికి లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అలెర్ట్ ఎన్‌జిఒ స్టేట్ కోఆర్డినేటర్ శీలా శ్రీను, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ బి.నాగార్జున, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, అలెర్ట్ సోషల్ వర్కర్లు పాల్గొన్నారు.

పి4 సర్వేకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి.4 కార్యక్రమానికి నగర ప్రజలు సహకరించాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి.సుధాకర్ కోరారు. మంగళవారం సచివాలయ సిబ్బందితో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పి4 లీడ్‌పై సమీక్షించారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికి కుళాయి, విద్యుత్తు, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక పింఛన్ సక్రమంగా అందుతున్నదా, తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్లు, ఇతర సంక్షేమ పథకాల వివరాలను ఏ విధంగా నమోదు చేయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కాకినాడ నగరంలో 1500 బంగారు కుటుంబాలను నగర పాలక సంస్థ ఉద్యోగులు దత్తతను తీసుకోవడం జరిగిందని వివరించారు. అందరూ ఉద్యోగుస్తులతో పాటు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వారు కూడా ముందుకు వచ్చి దత్తతను స్వీకరించాలని సూచించారు. పి4 లీడ్ సర్వేకు వచ్చే సచివాలయ ఉద్యోగులకు ప్రజలు సహకరించి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి కమిషనర్ కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ఎసి సుధాకర్

నేరాలు ఘోరాలు

చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడిలో ఇటీవల పెంటి మరియమ్మ ఇంటిలో జరిగిన చోరీకి సంబంధించి కేసులో చోరీకి గురియైన బంగారంతోపాటు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చోరీపై కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో చోరీకి పాల్పడిన ఇద్దరు బాలురులను స్థానిక మరిడమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 30 గ్రాముల బంగారం, రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

బైక్ ఢీకొని యువకుని మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగి గ్రామంలోని దళమ్మ చెరువు గట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వేళంగి గ్రామంలో కొప్పిశెట్టి వారి పేటకు చెందిన కోసూరి వెంకటేష్(22) కాకినాడ ఆదిత్య కాలేజీలో బిబిఎ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం ఉదయం బైక్‌పై ఇంటి దగ్గర నుంచి బయలుదేరి కాకినాడ కాలేజీకి వెళ్తుండగా ధళమ్మ చెరువు గట్టు వద్ద ఒక గుర్తు తెలియని బైక్ వేగంగా నడుపుకుంటు వచ్చి వెంకటేష్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమైంది. ప్రమాద సంఘటన తెలిసుకున్న క్షతగాత్రుని తండ్రి వెంకటేష్‌ను కాకినాడలో ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు.

ఫేక్ చలానాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం దేవస్థానంలో కనకదుర్గ ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఇపిఎఫ్ నిధులు జమ చేయకుండానే చేసినట్లుగా ఫేక్ చలానాలు ఇచ్చి మోసం చేసిన ఏజెన్సీపై దేవస్థానం అధికారులు అన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటీవల ఇఒ వీర్ల సుబ్బారావు ఈ ఘటనకు సంబంధించి పూర్తి ఆధారాలతో సహా ఇపిఎఫ్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో ఇఒ ఆదేశాలతో సంబంధిత అధికారులు రాజమహేంద్రవరం ఇపిఎఫ్ కార్యాలయంలో ఘటన వివరాలను సమర్పించి వారి సూచనల మేరకు ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మద్యం తాగి వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు కోర్టు ఒక నెల జైలు శిక్ష విధించిందని ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. అన్నయ్యపేట సెంటర్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం తాగి వాహనాన్ని నడుపుతున్న మండపేటకు చెందిన ఆసపు శివ సత్యనారాయణ, ధవళేశ్వరానికి చెందిన పట్నాల రోహిత్ ఈ నెల 17వ, 19వ తేదీల్లో పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రామచంద్రపురం ఎజెఎఫ్‌సిఎం కోర్టు మేజిస్ట్రేట్ నాగేశ్వరరావునాయక్ నిందితులకు నెల రోజులు జైలు శిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు.

ఆరుగురు సారా విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి సారాను విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు కోరుకొండ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్‌బాలాజీ తెలిపారు. మండలంలోని ఇటికాయలపల్లి, రంప ఎర్రంపాలెం, గంగంపాలెం, కోరుకొండ మండలం గాదరాడ గ్రామాల్లో ఈ దాడులు జరిగాయన్నారు. నిందితుల నుంచి 60 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి కూరగాయల మార్కెట్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... అమలాపురం రూరల్ ముక్కామల శివారు ఇరుసుమండకి చెందిన వెంపల చంద్రశేఖర్(50) ఐషర్ వ్యాన్‌పై కొత్తపేట నుంచి రాజమహేంద్రవరం వెళ్తుండగా రావులపాలెం వద్ద బిక్కవోలు మండలంలోని ఊలపల్లికి చెందిన వాస వెంకట మురళి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ వరకు వ్యాన్‌ను ఆపి చంద్రశేఖర్‌తో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యాన్ మడికి కూరగాయల మార్కెట్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక భాగంలో బలంగా ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్ చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే వాహనంలో ప్రయాణిస్తున్న మురళీ తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రొక్లెయిన్ సహకారంతో పోలీసులు వెలికి తీసి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.నరేష్ తెలిపారు.

వ్యక్తిపై యువకుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని గోకాడ సూరిబాబు అనే వ్యక్తిపై ఇద్దరు యువకులు దాడి చేసి గాయపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సీతానగరానికి చెందిన కోట శివ, కోట నాని అనే ఇద్దరు యువకులు ప్రతిరోజూ సూరిబాబు ఇంటి పక్కన ఫ్రీ ఫైర్ ఆడుతూ శబ్దం చేస్తున్నారు. ఇది న్యూసెన్స్‌గా మారడంతో సూరిబాబు ఆదివారం రాత్రి వారిని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన యువకులు సూరిబాబుపై దాడికి తెగబడ్డారు. ప్రస్తుతం సూరిబాబు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుడు ఇచ్చిన వాంగ్మూలం మేరకు సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం వద్ద జాతీయ రహదారిపై నరేంద్రపురం సెంటర్లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ నారాయణమ్మ తెలిపిన వివరాల మేరకు..ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన చవల శ్రీనివాస్(38) స్కూటర్‌పై గ్రామాల్లో తిరుగుతూ రాగి కడియాలు అమ్ముకుంటాడు. నరేంద్రపురం జాతీయ రహదారి డివైడర్ పక్క నుంచి వెళుతుండగా లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

పలు చోట్ల 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

జిల్లాలోని పలు మండలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు జరిగాయి. పంటల సాగులో మెలకువులను వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. రైతులకు రాయితీపై అపరాల విత్తనాలు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాజులూరు జిల్లాలో 90, 300 హెక్టార్లలో వరి సాగు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని తర్లంపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో 90,300 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారని, ఇప్పటివరకు 30 వేల హెక్టార్లలో నాట్లు వేయడం జరిగిందన్నారు. రైతులు, కౌలు రైతులు ఆధునిక సాంకేతికతలో భాగంగా రైతులు అందరూ డ్రోన్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. డ్రోన్స్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులు, రసాయన పురుగు తెగులు మందులు పిచికారి చేసుకోవచ్చని వివరించారు. రైతులకు 80 శాతం రాయితీపై డ్రోన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. అనంతరం వరి పొలంలో నానో యూరియా ఎరువును డ్రోన్ ద్వారా పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కరప సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాబురావు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసవర్మ, సర్పంచ్ నరాల బాలరాజు, ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి సింహాద్రి, సొసైటీ ప్రెసిడెంట్ కొండమూరి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** మండలంలోని పెద్దనాపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, మండల ఉద్యానవన శాఖ అధికారి కె.దివ్యశ్రీ మాట్లాడారు. అనంతరం రైతులకు విత్తనాలు, పురుగుమందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్, ఎంపిటిసి సభ్యులు ఈశ్వర రావు, ఎఎంసి డైరెక్టర్ శెట్టి సూరిబాబు, రైతులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని మురారి గ్రామం లో మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిఎ బుల్లిబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులకు 100 శాతం రాయితీతో వచ్చిన కందులు, మినుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పి.చంద్రమౌళి, రేణుకాదేవి, రైతులు పాల్గొన్నారు. **పిఠాపురం** మండలంలోని చిత్రాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఎడిఎ పి.స్వాతి రైతులకు సార్వ నారుమడులలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు. వెదజల్లు పద్ధతిలో సార్వా సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వైవి.గంగాధర్, సర్పంచ్ కె.సునీత, వ్యవసాయ విస్తరణ అధికారులు సూర్యనారాయణ మూర్తి, రమ్య, రైతులు పాల్గొన్నారు. **జగ్గంపేట** మండలంలోని మల్లిసాల, కాండ్రెగుల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్ సాగుకు సిద్ధమయ్యే రైతులు వెదజల్లే పద్ధతిని ఎంచుకోవాలన్నారు. ఈ సదస్సులో మండల వ్యవసాయాధికారి

కాజులూరులో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జెడి

నరసింహం, హెచ్ఒ విజయలక్ష్మి, టిడిపి నాయకులు సర్వసిద్ధి లక్ష్మణరావు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. **గొల్లప్రోలు** మండలంలోని దుర్గాడ గ్రామంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వరి వెదజల్లే విధానం, గట్లపై కంది, బిందు సేద్యం, పామాయిల్ రాయితీలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు కంది, మినుముల మినీ కిట్లు వందశాతం రాయితీపై రైతులకు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి.సత్యనారాయణ, ఉద్యానవన అధికారి సోమ రాజశేఖర్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్ నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, టాయిలెట్స్, లైటింగ్, పిఎ సిస్టం, సామ్యానాలు, ట్రాన్స్‌పోర్ట్, భోజన, వసతి, తాగు నీరు, పారిశుధ్యం వంటి అంశాలపై ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల ఒకటో తేదీ నుంచి 12 వరకు జాతీయ జూనియర్ మహిళల

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

హాకీ ఛాంపియన్ షిప్, ఆగస్టు 3 నుంచి 20 వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కాకినాడ క్రీడా మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఒకే చోట రెండు ప్రధాన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో అధికారులు సదుపాయాల ఏర్పాటులో ప్రణాళికా ప్రకారం పని చేయాలని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. హాకీ టోర్నమెంట్‌కు సంబంధించి 30 టీములకు సంబంధించి ఏయే రాష్ట్రాలకు ఏ ప్రదేశాల్లో వసతి కల్పిస్తున్నామో అక్కడ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు స్పష్టమైన అవగాహనతో పని చేయాలన్నారు. రెండు కార్యక్రమాలకు వేరువేరుగా వైద్య బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ వెంకటరావు, సిపిఒ పి.త్రినాథ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్, డిఎఫ్ఒ పివిఎస్.రాజేష్, ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న రత్నాకర్

మాలలపై దుష్ప్రచారం తగదు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్‌సి రిజర్వేషన్ ఫలాలను మాల సామాజిక వర్గమే పొందుతుందని కొన్ని రాజకీయ పార్టీలు, కొన్ని వర్గాలు దుష్ప్రచారం చేస్తున్నాయని రాక్స్ అండ్ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్.రత్నాకర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం మొత్తంలో 1108 ఎస్‌షి కులాలు ఉన్నాయన్నారు. వీరిలో కులపరంగా చిన్న చిన్న వ్యత్యాసాలు ఉన్నప్పటికీ దేశం మొత్తంలో చమార్లు పెద్ద కులంగా ఉన్నారన్నారు. తెలుగు రాష్ట్రాలలో మాదిగ సోదరుల కన్నా మాలలు ఒక మెట్టు ముందున్న మాట నిజమేనన్నారు. వర్గీకరణ పేరుతో బిజెపి ఎస్‌సి కులాలను విడగొట్టి రాజ్యాధికారం వైపు కన్నెత్తి చూడకుండా కుట్ర చేస్తుందన్నారు. తాము మాదిగలకు వ్యతిరేకం కాదని, ఎస్‌సి వర్గీకరణ చట్టాలు వెనక్కి తీసుకునేంతవరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమబాబు, నెల్లి సూరిబాబు, కాకర రవితేజ, నడిపూడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య కారక పరిశ్రమలను ఎత్తివేయాలి: విమలక్క

ప్రజాశక్తి - పిఠాపురం

తీర ప్రాంత మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే కాలుష్య కారక పరిశ్రమలను ఎత్తివేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభ స్థానిక సూర్యరాయ గ్రంథాలయం ప్రాంగణంలో జరిగింది. తొలుత ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి సభాస్థలి వరకు ప్రదర్శన నిర్వహించారు. సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగణంలో ఎఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న

సభలో మాట్లాడుతున్న విమలక్క

పిఠాపురం నియోజకవర్గంలో మత్స్యకారులను రోడ్డున పడేసే కాలుష్య కారక పరిశ్రమలు నిలిపివేయాలని కోరారు. తీర ప్రాంతంలోని విషతుల్యమైన పరిశ్రమల వలన వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడటమే కాకుండా మత్స్య సంపద, సాంప్రదాయ ఉపాధి దెబ్బతిని వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. తీర ప్రాంతంలో హేచరీస్‌పై ఆధారపడి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న వేలాది మంది ఉపాధి దెబ్బతింటుందని అన్నారు. అడవులను నాశనం చేసి ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో ఆదివాసులను కేంద్ర ప్రభుత్వం హత్యలు చేస్తుందని విమర్శించారు. తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాకుల వీరాంజనేయులు గొల్ల అంజయ్య, నాయకులు వల్లూరి రాజబాబు, బి.రమేష్, ఏపూరి సుధాకర్, కె దుర్గారావు, ఖదీర్, కృష్ణ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు సచివాలయంలో సేంద్రీయ వ్యవసాయ విధానంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మద్రాసు ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ అడిషనల్ మేనేజర్ కిషోర్‌బాబు, శాస్త్రవేత్తలు ఎ.సీతారామ శర్మ, ఇలియాజర్, డిఆర్‌సి ఎడిఎ మాలకొండయ్య పాల్గొని రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇ.సత్య, రైతులు పాల్గొన్నారు.

బాబు మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఏడాది పాలనలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పితాని బాలకృష్ణ, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు మాతా మురళి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్య భాస్కర ఫంక్షన్ హాల్‌లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారని, ఏడాది కాలంలోనే ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొమ్మేటి సామ్యూల్‌సాగర్, కాదా గోవిందకుమార్, చింతలపాటి శ్రీనివాసరాజు, ధూళిపూడి బాబి, పెట్ల సూర్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - యానాం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి తిర్రి గోపి అన్నారు. మంగళవారం స్థానిక మెట్టకూరు రీజెన్సీ జూనియర్ కళాశాలలో 'ఏక్ పేడ్ మాకే నామ్ 2.0' కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే వారి తల్లి పేరిట మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పిఎం.ప్రసాద్, వినాయకరావు, వీరకుమార్, మల్లికార్జునరావు, మన్నే కిరణ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

వేద పాఠశాలకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

కాకినాడ కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో పెద్దాపురంలో ఏర్పాటుచేసే వేద పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి మంగళవారం పరిశీలించారు. పెద్దాపురం-సామర్లకోట రహదారిలో ఏలేరు ఇంజనీరింగ్ కార్యాలయం సమీపంలో 3 ఎకరాల స్థలాన్ని ఆయన పరిశీలించారు. టిటిడి కళ్యాణ మండపం వద్ద ఉన్న పూడ్చివేసిన కాశీరాజు చెరువు గర్భంలో ఓల్టేజ్ హోమ్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. అలాగే రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఆవరణలో కేటాయించిన నియోజకవర్గ స్వర్ణాంధ్ర - 2025 కార్యాలయ భవన స్థలాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఆర్‌డిఒ శ్రీరమణి, తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖ తీరుపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గంపేట

అగ్నిమాపక శాఖ తీరుపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. మంగళవారం స్థానిక స్వామి వివేకానంద విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు స్థానిక అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి చల్లా అనిల్‌కుమార్ అగ్నిమాపక వ్యవస్థ పనితీరు, నిర్వహణను ప్రదర్శించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎలా సమాచారం వస్తుంది, వారు ఏరకంగా స్పందిస్తారు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దాపురప్పాడు గ్రామంలో మంగళవారం చేపట్టిన చెత్త సేకరణను డిఎల్‌పిఒ అన్నామణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తగా సేకరించి చెత్త నుంచి సంపద కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ఎప్పటికప్పుడు స్పందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.వీరభద్రరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక నర్సీపట్నం రోడ్‌లో జనసేన, వివేకానంద సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ ప్రారంభించారు. రామకష్ణ లయన్స్ నేత్ర వైద్యశాల వైద్యులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి ఛైర్మన్ మైరాల నాగేశ్వరరావు, లింగంపర్తి పిఎసిఎస్ అధ్యక్షుడు పెంటకోట మోహన్, శిబిరం నిర్వాహకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్థాయి బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీ అధికారులకు బాలల పరిరక్షణ బాలల చట్టాలపై శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిహెచ్.వెంకటరావు, కె.శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాడిశెట్టి రాజాను సత్కరిస్తున్న ఎస్‌సి సెల్ నాయకులు

ఎస్‌సిలకు భద్రత కరువు

ప్రజాశక్తి - తుని

కూటమి పాలనలో వైసిపికి చెందిన ఎస్‌సిలకు భద్రత కరువయ్యిందని వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బత్తుల కుమార్‌రాజా అన్నారు. మంగళవారం వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజాను తునిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. జిల్లాలో వైసిపికి చెందిన ఎస్‌సిలపై వేధింపులు, దాడులు పెరిగిపోయాయని అన్నారు. జగన్ పరిపాలనలో రాజకీయ వివక్షత లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. జగన్, చంద్రబాబు పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు లంక కృపానందం, బండి నానిబాబు, కర్రి జగదీష్, దడాల గంగాధర్, దడాల సూరిబాబు పాల్గొన్నారు.

సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - సామర్లకోట

వాహనాలపై గ్రీన్ టాక్స్ తగ్గించడాన్ని స్వాగతిస్తూ మంగళవారం స్థానిక లారీ యూనియన్ కార్యాలయం వద్ద సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చినరాజప్ప, రామస్వామిలను యూనియన్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షులు పబ్బినీడి దుర్గాప్రసాద్, కార్యదర్శి పెదిరెడ్ల కృష్ణ, యూనియన్ నాయకులు వీర ప్రభాకర్, కూటమి నాయకులు అడబాల కుమారస్వామి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge at Kakinada
O.S. No. 543/2020

Between:
Central Bank of India, Sarpavaram Junction Branch, Opposite to Boat Club, Pithapuram Road, Kakinada ...*Plaintiff*

AND

Chinni Satya Venkata Ramakrishna and another ...*Defendants*

To:
D-2: Kanchustambham Venkata Satya Prasad, S/o. K.V.Reddy, Business, Prop: Saibhya Agro Storage, Dharmavaram, D.No. 69-317/5A, Nagavanam, Prathipadu Mandal.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 25-7-2025 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.రమాకాంత్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849215992

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM
ENGINEERING SECTION

Request for Proposal **Dated: 22-07-2025**

Request for Proposal are invited for the following work from the eligible contractors only.

Sl.No.	RFP / NIT No.	Name of the work
1	160/MCR/RFP/ 2025-26	Appointment of 3rd Party Quality Control Agency for all Engineering Works in Rajamahendravaram Municipal Corporation

RFP can be downloaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from **Dt. 22-07-2025 at 02.00 P.M** on wards. Last date of time of receipt of RFP on or before **Dt. 06-08-2025 upto 2.30 PM.**

Sd/- **P.PRASANTHI,** *IAS,*
Commissioner (FAC)
Municipal Corporation, Rajamahendravaram

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.10 of 2019
O.S.No.105 of 2015

Between
పరకాల శ్రీరామ్ ...**D.Hr**
And
నేలప్రోలు ప్రభాకరరావు ...**J.Dr**

J.Dr. నేలప్రోలు ప్రభాకరరావు S/o.పాపయ్య, వయస్సు 60 సం॥లు, BSNL.రిటైర్డ్ సీనియర్ సెక్షన్ సూపర్‌వైజర్, D.No.29/538,N.T.R..నగర్, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం J.C.J., ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు పటిషన్ **ది. 25-07-2025వ** తేదీన వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కాని మీ న్యాయవాదితో కాని ఉదయం **10.30** గంటలకు పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం **M.K.MOHIUDDIN**
22-07-2025 ADVOCATE PEDDAPURAM

మాహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ప్రత్తిపాడు
O.S. No. 232/2021

Between:
బ్రాంచి మేనేజర్, ఇండియన్ బ్యాంక్, అన్నవరం ...**వాది**
మరియు
ఆకాష్ డైరీ జాయింట్ లయబిలిటి గ్రూప్, వెంకటాపురం ప్రెసిడెంట్: ఏనుగు మల్లారావు వగైరా ...**ప్రతివాదులు**

To:
5వ ప్రతివాది: గాది సత్తిబాబు, తండ్రి: రాములు, 55 సం॥లు పాలవ్యాపారం, ఇంటి నెం. 1-96, వినాయకుడి గుడి వీధి, వెంకట నగరం, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు కోర్టు పరిధి.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసినా, మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 28-07-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10-30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేని యెడల, మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
మంగిపూడి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్ & నోటరి పబ్లిక్
పెద్దాపురం పెద్దాపురం - 533437
20-07-2025 సెల్: 9246690079

అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వీరమణి, వీరవేణి, సిఐటియు మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడారు. లబ్ధిదారులకు ముఖచిత్రం యాప్ పెట్టడం వల్ల అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు, లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి యాప్‌లను రద్దు చేసి, రిజిస్టర్ ద్వారానే లబ్ధిదారులకు సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనసూరి చెల్లారాణి, దంగాడి పుష్పలత, కనికర్ల గంగాభవాని, సత్యవేణి, రాజేశ్వరి, లక్ష్మి, తనుజ, అప్పలకొండ పాల్గొన్నారు.

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S.No.1017 of 2023

Between :
Vasireddy Chakradhara Rao@Babji ..Plaintiff
and
1) Medapati Mani Kumari
2) Medapati Sai Kiran Reddy ...Defendants

To,
1. Medapati Mani Kumari, W/o. (Late) Ramesh Reddy, Age: 44 years, Occ: House Wife, R/o.Door No.3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction. **(Defendant No.1)**
2. Medapati Sai Kiran Reddy, S/o. (Late) Ramesh Reddy, Age: 24 years, Occ: Private Employee, R/o Door No. 3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction **(Defendant No.2)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that both of you shall appear before the Hon'ble Court on **21-08-2025** either in person or through your advocate at **10.30 A.M,** if both of you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:18-07-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.No.16 / 2025

Between:
Vasamsetti Venkata Rama Kishore ...Appellant/Defendant
and
APEX Frozen Foods Ltd., a company represented by its Managing Director-cum-Chairman K.Satyanarayana Murthy, Regd. Office at Panasapadu Village, Samalkot Madal, by its authorized signatory Bikkina Ravindra. ...Respondent/Plaintiff

To:
APEX Frozen Foods Ltd., a company represented by its Managing Director-cum-Chairman K.Satyanarayana Murthy, Hindu, registered office at Panasapadu Village, Samalkot Mandal, by its authorised signatory Bikkina Ravindra, S/o. Ramakrishna Chowdary, Employee, D.No.7-5-17/18-CC2, Savithri Apartments, Veterinary Hospital Road, Ramaraopet, Kakinada.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్/వాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**01-08-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును. **(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

G.S.ప్రభాకరరావు, G.V.లక్ష్మి
అడ్వకేట్స్, డో.నెం.67-1-43/3, అశోక్‌నగర్
కాకినాడ, సెల్: 9441712729

మహరాజశ్రీ కొవ్వూరు IX వ అధనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం:612/2023
ఒ.స్. నెం: 55/17

Between:
పిటిషనర్/వాది: శ్రీ అచంట సత్యనారాయణ, తండ్రి: లేటు సుబ్బారావు, హిందు, పురుషుడు, వయస్సు 70, సం॥లు, కూలి పని, డో.నెం. 2-15, వెంకావారిగూడెం గ్రామం, జీలుగుమల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.
మరియు
రెస్పాండెంట్స్:
1. ఏలూరు రోమన్ క్యాథలిక్ చర్చి అఫ్ ఇండియా మరియు మరికొందరు
7. శ్రీమతి. కొయ్యలముడి భ్రమరాంబ, భర్త: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 56 సం॥లు, డో.నం 3-144, గంగవరం గ్రామం, అస్వారావుపేటా, మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.
9. శ్రీ అచంట నాగేస్వరరావు, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 71 సం॥లు, డో.నం 3-22, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.
10. శ్రీ అచంట శ్రీరామచంద్రమూర్తి, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 68 సం॥లు, డో.నం 3-22, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.
13. శ్రీమతి. ఆంధ్రు సత్యవతి, భర్త : సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 65 సం॥లు, తాళ్ళురు గ్రామం, జగ్గంపేటా మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.
14. ఆంధ్రు కిషోర్, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 50సం॥లు, తాళ్ళురు గ్రామం, జగ్గంపేటా మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.

పై నంబరు యాడ్ పార్టీ పిటిషన్లో 7, 9, 10, 13, 14 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు నుండి కోర్టు ద్వారా, పోస్టు ద్వారా నోటీసులు పంపించియున్ననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పై నెంబరు పిటిషన్ **ది. 28-07-2025 తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని హజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు నిర్ణయించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేదీ: 28-07-2025
స్థలం:కొవ్వూరు **శ్రీ దుగ్గిరాల తాతారావు**
ది.వి 18-07-2025 అడ్వకేట్/పిటిషనర్/వాది